తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం 21 ఏప్రిల్ 2024 | పేజీలు : 08
Follow :



# అకాల వర్షం అపార నష్టం





- చేవెళ్ళలో భారీగా దెబ్బతిన్న పంటలు
- బోరుమన్న రైతు గుండె
- కోట్ల రూపాయలు నష్టపోయిన రైతులు
- పంటల నష్టాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి తులసి

**చేవెళ్ల, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు. ఆరుకాలం చెమటోడ్చి పండించిన రైతు పంట అకాల వర్షాలకు పండించిన పంటలు నెలరాలాయి. కాలం కన్నెర చేసింది. రైతు కళ్ళు చెమ్మగిల్లాయి. రైతు ఆశలు అడియాశలయ్యాయి. చేవెళ్ల మండలం గొల్లపల్లి కమ్మెట గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నేలమట్టమయ్యాయి. చేతికొచ్చిన పంట నేలరాడడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. దీంతో నష్టపోయిన పంటలను శనివారం మండల వ్యవసాయ అధికారి తులసి రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతు పక్షాన వారు ఇలా అన్నారు. గొల్లపల్లి రెవెన్యూ ధర్మసాగర్ గ్రామంలో బలవంత్ రెడ్డి అనే రైతు 12 ఎకరాలలో బొప్పాయి తోట పూర్తిగా ధ్వంసం అయిందని, కమ్మెట గ్రామంలో మూడు ఎకరాలలో మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి పంట నష్టం అంచనా వేశారు. వీరు రూపొందించిన నివేదికను ఉన్నత అధికారులకు పంపుతానన్నారు. రైతులు అకాల వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ అశోక్, ఏఈఓ రమేష్ రైతులు పాల్గొన్నారు.

### నియోజకవర్గంలో ప్రతి కాలనీ
## సమస్య పరిష్కారానికి కృషి చేస్తా



- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడు అవ్వాలి
- ప్రతి నిరుపేదకు ప్రభుత్వ ఫలాలు అందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ రావాలి
- చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలోని ప్రతి వీధి, కాలనీ సమగ్ర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే... కేంద్రం లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ తో కలిసి కొండాపూర్ డివిజన్ పరిధి అమర్ సొసైటీలో శనివారం పలు కాలనీల అసోసియేషన్లతో ఆయన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదేనని... అందుకు ప్రతిఫలంగా చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం తో పాటు శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అద్భుత ప్రగతిపదం వైపు మళ్లించే బాధ్యతను తాను తీసుకుంటానని కాంగ్రెస్ నేత వాలిదాసు జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి గడ్డం రంజిత్ రెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని, అయితే మరింత సమృద్ధిగా సంక్షేమ పథకాలు ప్రజలను చేరాలంటే కేంద్రంలో

మిగితా 2లో





## ఆర్ఆర్ తరపున సీఆర్ ఇంటింటి ప్రచారం

**శంకర్‌పల్లి ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** చేవెళ్ళ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని శంకర్‌పల్లి మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి తరపున వారి బావమరిది చెన్నారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మహిళలతో చర్చించి.. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలిచిన వెంటనే అర్హులైన ప్రతి ఇంటికి ఆరు గ్యారంటీలు తీసుకువస్తారని చెన్నారెడ్డి ప్రతి ఒక్కరికీ హామీనిచ్చారు.

## చేవెళ్ల ఎంపీ సీటుపై బీఆర్ఎస్ అధిష్టానం సీరియస్!



మిగితా 2లో

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎపిసోడ్‌తో అలెర్ట్
- రంగంలోకి కేటీఆర్.. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో అత్యవసర సమావేశం..
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత..
- ప్రజా తీర్పును కాదని పార్టీని వీడితే రాజకీయ భవిష్యత్తుకు నష్టం తప్పదని స్పష్టీకరణ
- బిసి వర్గాల పెద్ద దిక్కు ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ఎట్టి పరిస్థితుల్లో గెలిపించుకొని ఆ వర్గాలకు గౌరవిద్దాం..
- వెంటనే ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేయాలని ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జిలకు కేటీఆర్ దిశానిర్దేశం..

# దోమల బెడదనుండి పట్టణ ప్రజలను కాపాడండి

- దోమతెరతో వినూత్న రీతిలో నిరసన
- మున్సిపల్ అధికారులకు వినతిపత్రం
- భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేశం



**తాండూరు ఏప్రిల్ 20(జనంసాక్షి) :** దోమల బెడదనుండి పట్టణ ప్రజలను కాపాడాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేశం పేర్కొన్నారు. శనివారం తాండూరు మున్సిపల్ ఎదురుగా పట్టణ బిజేపి శాఖ ఆధ్వర్యంలో దోమతెరతో వినుత్న రీతిలో నిరసనచేపట్టారు.అనంతరం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చెత్త పేరుకపోవడంతో పట్టణంలోని పలు కూడళ్ళలో దురుగందమైన వాయు వేలువడుతుందన్నారు.పాత తాండూర్ లోని కోటేశ్వర దేవాల యం వెల్లే దారిలో, మంగలి గల్లి పాతకూరగాయల మార్కెట్ యందు మరియు బస్టాండుకు వెల్లే దారిలో పార్కు ప్రక్కన దొడ్డి కొమురయ్య విగ్రహం ఎదురుగా , పట్టణంలోని పలు ప్రాంతాలలో చెత్త పాయింట్లు వెలువడం వల్ల దోమల బెడద తీవ్ర మైందన్నారు. దీంతో విష జ్వరాలు, డెంగు పలు రకాల వ్యాదులతో ప్రజలు ఇబ్బందులు పదుతున్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి కోర్టు వరకు విద్యుత్ దీపాలు వెలగడం లేదు. దీంతో ఆప్రాంత మంతా చికటిమయం అయిందన్నారు.యశోదనగర్ లోని నాగారం నర్సింలు ఇంటి నుండి మేన్ రోడ్ వరకు లైట్లు వెలగడం లేదన్నారు. త్రాగు నీటిని సమయపాలన లేకుండ ఎప్పుడు పడితే అప్పుడు వదులుతున్నారు. కనుకు సమయపాలన పాటించి ఉదయం 6-00 గంటలనుడి 9-00 గం॥ఎల వరకు నీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడి పుట్టిన రోజు వేడుకలు



**కాప్రా, ఏప్రిల్ 20 (జనం సాక్షి) :** ఉప్పల్ నియోజకవర్గం డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ యన్టిఆర్ కూడలి లో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు చంద్రబాబు నాయుడు హైదరాబాదు నగరానికి చేసిన సేవలను కొనియాడారు. అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో చూపిన మహా నాయకుడు, అమెరికా అధ్యక్షుడు సైతం హైదరాబాద్ నగరానికి రప్పించిన మహా నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియా డారు. శత్రువులను సైతం మిత్రులను చేయగల సత్తా ఉన్న ప్రజా నాయకుడు, ప్రపంచం మెచ్చిన నిస్వార్థ నాయకుడు అందరి అభిమాన నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75 పుట్టనరోజు సందర్భం గా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షులు టీ జి కె మూర్తి, తెలంగాణా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డ మీద రాములు యాదవ్, సీనియర్ నాయ కులు బింగి బిక్షపతి గౌడ్, కొమ్ము ఉపేందర్, వెంకటేష్, శ్రీనివాస్ బొప్పన పాల్గొన్నారు.

## మహావీర్ జయంతి సందర్భంగా మాంసాహార దుకాణాలు తెరిస్తే భారీ జరిమానా

**రాజేంద్రనగర్, ఎప్రిల్ 20(జనం సాక్షి)** రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మణికొండ, నార్సింగి మున్సిపల్ కమిషనర్లు డి. ప్రదీప్ కుమార్, ప్రవీణ్ రెడ్డి ల ఆదేశాల మేరకు ఆదివారం (నేడు) మహావీర్ జయంతి సందర్భంగా మణికొండ పురపాలక సంఘంలో ఉన్న మటన్, చికెన్, ఫిష్ మార్కెట్లు ఎలాంటి మాంసాహార మార్కెట్లను తెరిచి అమ్మకం చేయకూడదని ,ఒకవేళ ఇలాంటి దుకాణ సముదాయాలను తెరిచి ఉన్నచో కన్సల్ట్ మున్సిపల్ జవాన్ ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ అధికారులు వచ్చి జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి కన్వీనర్‌గా సునిత సంపత్



**తాండూరు ఏప్రిల్ 20(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి కన్వీనర్ గా సునీత సంపత్ నియామకమయ్యారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తాండూరు ప్రాంతానికి చెందిన సునీత సంపత్‌ను తెలంగాణ కాంగ్రెస్ ఓబిసి కన్వీనర్‌గా ప్రకటించారు. ఈ సందర్భంగా తనను రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి కన్వీనర్‌గా నియమించ డంపట్ల సునిత సంపత్ సంతోషం వ్యక్తం చేశారు. నాపై నమ్మకం పెట్టి పదవి బాధ్యతలను అప్పగించిన అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి,రాహుల్ గాంధీకి,ప్రియాంక గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డికి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షికి,తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డికి, ,తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి అన్నకి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి పది బాధ్యతలు అప్పగించినందు కుగాను పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. మహిళలతో కలిసి ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తానని అన్నారు.

### నియోజకవర్గంలో ప్రతి కాలనీ

## సమస్య పరిష్కారానికి కృషి చేస్తా



కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై నియోజకవర్గ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడై ముందుకు నడవాల్సిన అవసరం ఉందని, భారీ మెజార్టీతో చేవల్ల సీటును కైవసం చేసుకోవడం ద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్షను బలంగా చాటాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలను పార్టీ నాయకులతో కలిసి రంజిత్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్ చర్చించారు. ఇందులో భాగంగా వాలిదాసు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, నియోజకవర్గంలో పరిధి ప్రతి నిరుపేదకు అన్ని రకాలుగా సహకరిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడతామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్య స్థాపనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని... ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజార్టీని కట్టబెట్టడం ద్వారా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు తోడ్పాటునందించాలన్నారు. ఈ కార్యక్రమంలో... పలు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చెయ్యాలి



**శామీర్ పేట్ (జనంసాక్షి ):**ఈ నెల 22 న్ నిర్వహించే సభను నాయకులు, కార్యకర్తలు విజయ వంతం చెయ్యాలని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. శనివారం తుంకుంట మున్సిపాలిటీలోని అంతాయపల్లిలో మీడియా సమావేశానికి ముఖ్య అతిధు లుగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి వజ్రెష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లు పాల్గొన్నారు.మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి ఈనెల 22వ సోమవారం పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలతో కలిసి నామి నేషన్ దాఖలు చేస్తారని పేర్కొన్నారు. నామినేషన్ తర్వాత సాయంత్రం 3 గంట లకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరు కానున్న పార్లమెంట్ స్థాయి బహిరంగ సభ ఏర్పాట్లను పర్య వేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సభకు లక్ష మందితో విజయవంతం చేస్తామని తెలిపారు. బీజేపీ కుల మతాలను అడ్డం పెట్టుకొని ఓట్లు దండుకోవాని చూస్తుంద న్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో సచ్చిపోయిందన్నారు. ఎంపీ ఎన్నికల్లో 50 వేల మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్, తుంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, శామీర్ పేట్ మండల అధ్యక్షులు వై. శంకర్ గౌడ్, బాలేష్, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, బాబు, మురళి, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## కేఎల్ఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మహేశ్వరం ఏప్రిల్ 18 జనం సాక్షి :** మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో రవీంద్ర చారి మేకల పాండు మూల హనుమంత రెడ్డి శ్రీకాంత్ గౌడ్ వంశీధర్ రెడ్డి వేణు పాల్గొన్నారు

# చేవెళ్ల ఎంపీ సీటుపై బీఆర్ఎస్ అధిష్టానం సీరియస్!

**హైదరాబాద్, ఏప్రిల్ 20(జనంసాక్షి) :** సిట్టింగ్ చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ గెల్చుకోవాలని బీఆర్ఎస్ అధినాయకత్వంరంగంలోకి దిగింది. ఈ స్థానం నుండి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న బిసి వర్గానికి చెందిన సీనియర్ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను పార్ల మెంటుకు పంపి ఆ వర్గాలకు ప్రత్యేకించి ముదిరాజ్ వర్గానికి గౌరవం ఇచ్చుకోవాలని పట్టుదలతో ఉన్నది. ఈ విషయంలో సీరియస్‌గా బిసి అభ్యర్థి నినాదంతో ప్రచారంలో సానుకూలం గా దూసుకుపోతున్న దశలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మారెందుకు సీఎం రేవంత్ రెడ్డి ని కలువడంతో కలకలం రేగింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు పార్టీ ఎమ్మెల్యేలు గాంధీ, యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు రోహిత్ రెడ్డి, మహేష్ రెడ్డి, మెతుకు ఆనంద్‌తో మాట్లాడి నష్టానివారణ చర్యలకు ఉపక్రమించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ లో చేరికపై అటు మీడియాలో వార్తలు జోరందుకున్న పరిస్థితుల్లో పార్టీ శ్రేణుల్లో గందర గోళం నెలకొనకుండా ఎంపిఅభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ సబితా రెడ్డితో ఉదయం భేటి అయ్యారు. బిసి అభ్యర్థి నినాదంతో ఎన్నికల్లో గెలుపు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ లోకి వెళ్ళకుండా ఆపాలని ఇరువురు నేతలు సమాలోచన చేశారు. చేవెళ్ల ఎంపీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ గెలుపును సవాల్ గా తీసుకున్న సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తో ఫోన్లో మాట్లాడి పార్టీ మారవద్దని, బిసి నినాదంతో బిసి అభ్యర్థి జ్ఞానేశ్వర్ ను పోటీకి దింపిన తాజా పరిస్థితుల్లో పార్టీని వీడితే ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళతాయని సూచించినట్లు సమాచారం మరోవైపు రాజేంద్ర నగర్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కూడా అభిప్రా య సేకరణలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మార్పుపై పూర్తిగా విముఖత చూపడం గమనార్హం. మరో వైపు నామినేషన్ల దశలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎపిసోడ్ ను బిఅరెస్ అధిష్టానం సిరియస్ గా తీసుకొని పార్టీకి నష్టం వాటిల్లకుండా వెంటనే అలెర్ట్ అయ్యింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాత్రి ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, సబితారెడ్డి, ఇతర చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలతో అత్యవసర సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ లోకి వెళతారని ప్రచారం జరిగిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా హాజర య్యారు. ప్రజలు విశ్వశించి బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే గా గెలిపించాక అధికార పార్టీలో చేరితే రాజకీయ భవిష్యత్తుకు తీవ్ర నష్టం తప్పదని కేటీఆర్ ఎమ్మెల్యేలకు సూచించారని తెలిసింది. ప్రజల్లో ఉండి కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి బిసి వర్గాలకు పెద్ద దిక్కుగా ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ను చేవెళ్ల ఎంపీగా గెలిపించుకునేందుకు సమనవయంతో పని చేయాల ని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వెంటనే అన్నిస్థాయిల పార్టీ కేడర్ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేయాలని, ఈ దిశగా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే లు రూట్ మ్యాప్ రెడీ చేసుకోవలని సూచించారు. ఎట్టి పరిస్తితుల్లో జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించి చేవెళ్ల గడ్డపై మూడోసారి గులాబీ జెండాను ఎగురవేద్దాం.. అని కేటీఆర్ స్పష్టం చేశారు. సమావేశంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, అరికెపుడి గాంధీ, కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, మెతుకు ఆనంద్, సీనియర్ నేత పంజుగుల శ్రీశైలం రెడ్డి, కార్తిక్ రెడ్డి, కాసాని వీరేష్ పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి

**కద్తాల్/తలకొండపల్లి ఏప్రిల్ 20 జనంసాక్షి:** తలకొండపల్లి మండల పరిధిలోని నిరుపేదలకు ఆపద సమయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన దుబ్బ పెద్దయ్య శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ విషయం బొచ్చుపల్లి రాములు ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భారతమ్మ,కి రూ 4,000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, రబ్బాని, బొచ్చుపల్లి రాములు, బొచ్చుపల్లి వెంకటయ్య, నరేష్, రాజు, పులిజాల విష్ణు, వద్దే జంగయ్య, వెంకటయ్య, రాములు, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**శేరిలింగంపల్లి,** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకున్న తలసాని.. శనివారం తెల్లవారుజామున సుప్రభాత సేవ సమయంలో స్వామివారిని దర్శికుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారికి రంగనాయకుల మంటపంలో ఆలయ పండితులు వారికి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు.

## వీరశైవ సమాజం ఆధ్వర్యంలో సునీత సంపత్‌కు ఘనంగా సన్మానం



**తాండూరు ఏప్రిల్ 20(జనంసాక్షి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఓబిసి డిపార్ట్ మెంట్ కన్వీనర్ గా సునిత సంపత్ ని నియమించి నందుకుగాను శనివారం తాండూరు వీరశైవ సమాజం కార్యవర్గ సభ్యులు సాధారంగా కలసి శాలువాతో పూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. మన రాష్ట్రంలోని వీరశైవ లింగాయత్‌లను కేంద్రంలో ఓ బి సి లో చేర్చుటకు మీవంతు కృషిచేయాలని వీరశైవ సమాజ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా టిపిసిసి ఓబిసి డిపార్ట్‌మెంట్ కన్వీనర్ సునిత సంపత్ మాట్లాడుతూ వీరశైవ సమాజం సభ్యుల సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. దీంతో సమాజం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్, వీరశైవ సమాజం సభ్యులు వాలి శాంత్ కుమార్, లింగదల్లి రవికుమార్ భద్రన్న, చంద్రశేఖర్, వాలి శ్రావణ్ కుమార్, సంపత్ కుమార్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయ ప్రవేశ పరీక్షలో 13 మంది విద్యార్థులు ఎంపిక

### సత్తా చాటుకున్న భారతీయ విద్యా మందిర్

**మోమిన్ పేట ఏప్రిల్ 20 జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుకులం విద్య ప్రవేశ పరీక్షల ఫలితాల్లో మోమిన్ పేటకు చెందిన భారతీయ విద్యా మందిర్ విద్యార్థులు సత్తా చాటుకున్నాడు మోమిన్ పేట మండల కేంద్రంలో అతి తక్కువ ఫీజులతో నడుస్తున్న భారతీయ విద్యా మందిర్ పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ఒకేసారి ఎంపిక కావడం విశేషం ఐదవ తరగతి గురుకుల విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 13 మంది ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల కలర్స్ పాండే నరేందర్ రెడ్డి తెలిపారు మండల విద్యాధికారి గోపాల్ మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాఠశాల అధ్యాపకులను ఉపాధ్యాయులను యాజమాన్యాన్ని అభినందించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులు ఏప్రిల్ 21న హాజరవ్వాలి

### చేవెళ్ళ అభ్యాసక సహాయ కేంద్రం కోఆర్డినేటర్ షేక్ మహబూబ్ వెల్లడి



**చేవెళ్ళ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం పరీక్షలు ప్రాక్టికల్స్ విధి విధానాలపై పరిచయ సమావేశం ఏప్రిల్ 21న ఆదివారం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు కళాశాల అభ్యాసక సహాయ కేంద్రం కోఆర్డినేటర్ షేక్ మహబూబ్ తెలిపారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ కార్యకలాపాలతో పాటు స్టూడెంట్స్ కు తరగతులు పరీక్షలు ప్రాక్టికల్స్ నిర్వహణ విధి విధానాల గురించి వివరించంచనున్నామ న్నారు. పరీక్ష నిర్వహణ మాడల్ పేపర్స్ గురించి తెలియజేస్తామన్నారు. యూట్యూబ్ వెబ్ రేడియోతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న సేవల గురించి తెలియజేస్తామన్నారు. పోస్ట్ గ్రాడియేట్ డిప్లమో విద్యార్థులు ఆన్లైన్‌లో అసైన్మెంట్ పంపాల్సిన విధానాన్ని తెలియజేస్తామన్నారు. విద్యార్థులు అందరూ తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కళాశాల అభ్యాసక సహాయ కేంద్రం కోఆర్డినేటర్ షేక్ మహబూబ్ కోరారు.

## తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచండి

### కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్20(జనంసాక్షి):** యాచారం మండలం మొండి గౌరెల్లి గ్రామం లో భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజారిటి తో గెలిపించాలని బూత్ అధ్యక్షులు గుడాల వెంకటేష్, శెట్టిపల్లి శివ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు పనిచేసి దగ్గరకు వెళ్లి కిసాన్ మోడీ డబ్బులు, కరోనా వాక్సిన్, ఫ్రీ రేషన్, అయోధ్య రాముని గుడి ఉపాధి హామీ పని శనివారం గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమలు అన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన డబ్బులతో నని కావున ఈ ఎన్నికలలో అభివృద్ధి చూసి కమలం పువ్వు గుర్తు కు ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, మాజి ఉపసర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, మహిళ మోర్చా అధ్యక్షురాలు గుర్రం శైలజ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు మర్రిపల్లి మల్లేష్, మాస్కురి శశిధర్, గుడుగుంట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## సైబరాబాద్ పోలీస్ కమిషనర్ నేతృత్వంలో... "దిల్ సె" అవగాహన కార్యక్రమం






**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** దిల్ సె ( డిజిటల్ లిటరసీ టు సెక్యూర్ యూత్) పేరుతో ఏర్పాటైన ఓ బృందం సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్(ఎస్సీ ఎస్సీ) సౌజన్యంతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతీ నేతృత్వంలో శనివారం ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శంషాబాద్ పరిధిలోని కన్హా శాంతి వనంలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు యోగాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఇందులో భాగంగా సైబరాబాద్ సిపి మాట్లాడుతూ... డిజిటల్ ఫుడ్ ప్రింటింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఆన్లైన్ లోని వ్యక్తిగత సమాచారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి సిపి అవినాష్ మహంతి విద్యార్థులతో ముచ్చటించారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ గేమ్ వ్యవహారాలు, ఆన్లైన్ విధానంలో ఏదైనా సమాచారాన్ని పొందుపరిచేటప్పుడు ఎలాంటి నిబంధనలను పాటించాలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలపైన, విద్యార్థుల పైన సోషల్ మీడియా ప్రభావం ఎంత మేరకు పనిచేస్తుందో, కొద్దిపాటి అజాగ్రత్త వల్ల ఎలాంటి దుశ్ఫలితాలు సంభవిస్తాయో సిపి ప్రయోగాత్మకంగా వారికి వివరించారు. మొబైల్ స్మార్ట్ ఫోన్‌లకు పిల్లలు బానిసలుగా మారకుండా, అవసరమైన మేరకే సమాచార సేకరణ, పొందుపరచుట గురించి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సీపీ క్షుణ్ణంగా తెలియజేశారు. సైబర్ నేరస్తుల వలలో ఎవరైనా చిక్కుకున్నట్టు అనిపిస్తే వెంటనే 1930 లేదా సైబర్ క్రైమ్.గవర్నమెంట్.ఇన్ అనే పోర్టల్ ద్వారా పోలీసుల సహాయ సహకారాలను తీసుకొని సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా సిపి అవినాష్ మహంతి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి కె. నరసింహ, సైబర్ క్రైమ్స్ విభాగం ఏసీపీ రవీందర్ రెడ్డి, చంద్రకాంత్ ఏసిపి, ఇతర పోలీసు అధికారులు కే శ్రీనివాస్ డి అజయ్ కుమార్, దిల్ సె బృందం ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ కాలనీ అధ్యక్షుడిగా సుధాకర్



**కాప్రా, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** హనుమాన్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏ సుధాకర్‌ను ఇటీవల జరిగిన ఎన్నికలలో ఎన్నుకున్నారు. శనివారం పూర్తిస్థాయి కమిటీని అధ్యక్షుడు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా నరేష్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా ఎం గణేష్ పూర్ణ చంద్రరావు, ఉపాధ్యక్షులుగా ఇ.సిద్ధారెడ్డి కోశాధికారి, పి. ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా, కె. ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సి. సోను సింగ్, జి. శివరాజ్ గౌడ్, పి. జగన్, కమిటీ సభ్యులుగా, జి. స్వామి గౌడ్, జి. వెంకటేష్,, సి. శ్రావణ్ కుమార్, బి. బిక్షపతి, జి. ఉమావతి, ఓ. జగదాంబ, సలహాదారులుగా జి. మల్లయ్య గౌడ్, ఎం. లక్ష్మణ్ చారి కె. సుధాకర్ రెడ్డి నియమించుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. కాలనీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు అందరి సహకారంతో ముందుకెళ్తానన్నారు. అధ్యక్షుడిగా తనకు అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యుత్ కోతలతో.. ప్రజలకు అసౌకర్యకరం

- బిజేపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం.



తాండూరు ఏప్రిల్ 20(జనంసాక్షి)సమయపాలన లేని విద్యుత్ కోతలతో ప్రజలకు అసౌకర్యకరంగా మారిందని బిజేపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం పేర్కొన్నారు. శనివారం విద్యుత్ కార్యాల యంలో పట్టణ బిజేపి ఆద్వర్యంలో విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజేపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో విద్యుత్ కోతలు తీవ్రతరం దాల్చాయని అన్నారు. ఎప్పుడు పడితే అప్పుడు తీస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. మాటల ప్రభుత్వం చేతలో చూపిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో మాత్రం గంటకు ఒకసారి కరెంట్ అధికారులు తీస్తున్నారు. మరియు జిరో బిల్లులు 6 గ్యారంటీలు ఇచ్చిన గాని కరెంటు బిల్లులు ఎదావిధిగా వసుల్ చేస్తున్నారు. అదేవిధంగా చాకలి (దోబి) వారికి గత ప్రభుత్వం 250 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ ఉండేది. కాని ప్రస్తుతం వీరికి కూడ కరెంటు బిల్లులు వసుల్ చేస్తున్నారు. ఈ విషయాలపైన వెంటనే చర్య తీసుకొని సమస్యలను పరిష్కరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో జరిగిన అధర్మాన్ని కట్టడి చెయ్యండి

సీఎం రేవంత్‌రెడ్డికి వినతి

## ధర్మారపు శ్రీకాంత్ ఎంఎస్ఎఫ్‌టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి






**కూకట్పల్లి ఏప్రిల్ 20 (జనంసాక్షి):** జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆయన ప్రాణ మిత్రుడు పూర్వ జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఓఎస్‌డి టు విసి రాష్ట్రంలో గల ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో గడిచిన మూడు సంవత్సరాలుగా వారిరువురు చేస్తున్న అవినీతి అక్రమాలపై సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసామని ఎమ్మెస్ ఎఫ్‌టిఎస్ ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్ తెలిపారు. జేఎన్టీయూ హైదరాబాధ్ యూనివర్సిటీలో 70 సంవత్సరాలు పైబడిన వారు వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టే నాటికి మించకూడదనే నిబంధనను తుంగలో తొక్కి అప్పటి ప్రభుత్వ పెద్దలకు కోట్లల్లో లంచం ఇచ్చి ఈ వైస్ ఛాన్సలర్ పదవిని తెచ్చుకున్నాడని ఆరోపించారు. వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే పూర్వ జేఎన్టీయూఎచ్ ఓఎస్డీ టు వీసిను అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి డిప్యూటేషన్‌పైన ప్రభుత్వ అనుమతి లేకుండా తీసుకుని వచ్చాడని అప్పటినుండి విరిరువురి ఆగడాలతో జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం పతనం ప్రారంభమైందన్నారు. ఒక్క పని కాదు ఆఖరుకు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫ్యాకల్టీ రాటిఫైకేషన్ నుండి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాటిఫికేషన్, అటానమస్ స్థాయి పొందుటకు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్, అటానమస్ కాలేజీల్లో రిసల్ట్స్ ఇవ్వడానికి, మళ్లీ కొత్త కోర్సుల అనుమతి కోసం ఇలా ఒక్కొక్క ఫైల్‌కి ఒక్కో ధర కట్టి అడ్మిషన్‌ల ప్రక్రియ మొదలు అవ్వగానే ప్రస్తుత వీసీ కుటుంబ సభ్యుల సంస్థ అయిన వజ్రా కన్సల్టెన్సీ ద్వారా ప్రముఖ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ల దందా ఒక్కటి కాదు రెండు కాదు దాదాపు 40 ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో కాలేజికి 5 నుండి 10 చొప్పున సీట్లు ఉచితంగా ఇవ్వాలి. లేనిచో ఆ కాలేజీల అనుమతి రద్దవుతుంది లేదా కాలేజీలపైన లేనిపోని చర్యలకు ఆదేశాలిస్తాడనే ఒక భయాన్ని కళాశాల యాజమాన్యాలలో కల్పించి, వారుకూడా వీసీకి ఒక 5 పక్కకు పెడితే మన దందా మనం చేసుకోవచ్చు అని భావించి "తేలుకుట్టిన దొంగల్లా" ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు ఉన్నాయి. దీని ఫలితంగా విద్యార్థులు తల్లిదండ్రులు మోసపోతున్నారు. ఇదిలావుండగా.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఫిబ్రవరిలోనే కాలేజీల తనిఖీల ప్రక్రియ మొదలు పెట్టాడు. కానీ ప్రభుత్వ పెద్దలు కల్పించుకుని ఆపేశారు. ఇప్పుడు అదే ప్రభుత్వ పెద్దలను తప్పుదోవ పట్టించి కోట్ల రూపాయలు సంపాదించాలని సంకల్పించి కాలేజీల తనిఖీ ప్రక్రియ మొదలు పెట్టాడు. మళ్లీ జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నేనే వస్తున్నానని ప్రచారం కూడా సన్నిహిత వర్గాలలో చర్చలు జరపడం, ప్రభుత్వంలో ఒక పెద్ద మనిషికి ఐదు కోట్ల రూపాయలు ఇచ్చానని చెప్పుకుంటూ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలను, జేఎన్టీయూ ఆచార్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దయచేసి రాష్ట్ర సాంకేతిక విద్యను జేఎన్టీయూ, హైదరాబాద్ విశ్వవిద్యాలయాన్ని కాపాడాల్సిందని, వీరిపైన శాఖ పరమైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రికి విన్నవించారు.

# మల్కాపూర్‌లో బిఆర్ఎస్‌కు భారీ బిగ్ షాక్

### కాంగ్రెస్‌లో చేవెళ్ల మండలం ఎంపిటిసి పోరం అధ్యక్షుడు బక్క రెడ్డి రవీందర్ రెడ్డి
### చేవెళ్ల మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మాల్గానీ నరేందర్ గౌడ్
### చేవెళ్ల మండలం మాజీ మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ మోసిన్



**చేవెళ్ళ, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీ శనివారం చేవెళ్ల కాంగ్రెస్ కార్యాలయంలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన బీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించి పార్టీ గెలుపునకు అందరూ కృషి చేయాలని వారు కోరారు. పార్టీ చేరిన ప్రముఖులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కి రావడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కృషి చేస్తానని చెప్పారు. పార్టీలో అందరితో కలిసిమెలిసి ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల్ సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజి సర్పంచ్ శైలజ రెడ్డి, మహిళా ఈ సమతవెంకట్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్ లు గంగి యాదయ్య, టేకులల్లి శ్రీనివాస్, చేవెళ్ల మండలం మాజీ మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ మోసిన్, చేవెళ్ల మండల్ ఎస్సీ సెల్ గండు రవీందర్ మాల్గని రవీందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్‌లోకి రావులపల్లి బీఆర్ఎస్ నాయకులు



**చేవెళ్ల, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ రావులపల్లి యూత్ ప్రెసిడెంట్ బూర్ల శ్రీనివాస్, మరియు బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ బూర్ల కుమార్, బూర్ల సుధాకర్, బూర్ల కుమార్, శనివారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామన భీమ్ భరత్ పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, దేవర వెంకటరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, చింపుల సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ రామచంద్ర గౌడ్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారందరికీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరూ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని అన్నారు.

# బిజెపి పార్టీతోనే దేశ అభివృద్ధిసాధ్యం

### బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్



**తాండూరు ఏప్రిల్ 20(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ తోనే దేశ అభివృద్ధిసాధ్యమని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల్ బిజెపి పార్టీ అధ్యక్షులు హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దేముల్,మారే పల్లి గ్రామాలలో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బిజెపి పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశ ప్రగతి సాధ్యం కావాలంటే మరోసారి మోడీకి అవకాశం కల్పించాలని అన్నారు. దేశంలో బిజెపి పార్టీ అన్ని వర్గాలకు సమానంగా హక్కులు కల్పిస్తున్నారని సూచించారు. చేవెళ్ల పార్లమెంటు బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించి, ప్రధానమంత్రి మోడీకి కానుకగా అందిస్తామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ సాహు శ్రీలత, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, మండల మాజీ అధ్యక్షులు సందీప్ కుమార్, మండల ఇంచార్జ్ గాజుల శాంత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపునకు ఆదివారం ఓకే..!

### కమిషనర్ రోనాల్డ్ రోస్ వెల్లడి


**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 20(జనంసాక్షి):** ప్రాపర్టీ ట్యాక్స్‌పై 5శాతం రెబెటుతో చెల్లించే వెసులుబాటు ఇంకా 10 రోజులే గడువున్న నేపథ్యంలో ఆదివారం కూడా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించుటకు జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్, సర్కిల్‌లో గల సిటిజన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ)లు ఆదివారం సెలవు దినంలో కూడా ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఓపెన్ చేసి ఉంటాయని కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఇప్పటివరకు 5 శాతం రిబెట్ పొందని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించాలని నగర ప్రజలను కమిషనర్ కోరారు.

# చేవెళ్ల గ్రామంలో గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం



**చేవెళ్ల, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా డీసీసీ ఉపాధ్యక్షుడు బండారీ ఆగి రెడ్డి, సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని అంబెద్కర్ నగర్, రెడ్డి కాలనీ, శ్రీసాయి నగర్ కాలనీలలో పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి ఓటు వేయాలని కార్యకర్తలు పెద్ద ఎత్తున గడపగడపకు ముమ్మరంగా ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పొట్ట రామకిష్టా, బండారి వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, యండి భాసిత్, మద్దెల శ్రీనివాస్, మల్గారి లాక్ష్మా రెడ్డి, మల్గారి మల్లా రెడ్డి, అత్తెల్లి రవీందర్ రెడ్డి, మల్గారి కార్తిక్ రెడ్డి, యం డి గాయసొద్దిన్, గుత్తి మల్లేష్, బీర్ల గణేష్, తదితర నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

# పొగడ పువ్వులతో శ్రీవారి అలంకరణ



**మల్కాజిగిరి,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** ఆనంద్ భాగ్ లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శ్రీవారి అలంకరణలో ముత్యాల పందిరిలో శ్రీవారికి ప్రీతికరమైన పొగడ పువ్వులతో అలంకరించారు. ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసి రమణాచార్యులు భక్తులను ఆకట్టుకునే విధంగా స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పొగడ పువ్వులను మధుగంధం పువ్వులు అని కూడా అంటారని,ఇవి చాలా సువాసన కల పువ్వులు. ఇట్టి పొగడ పూలు పూర్తిగా ఎండిన కూడా సుగందాన్ని వెదజల్లుతుంటాయి,స్వర్గంలో వికసించే పుష్పంగా దీన్ని చెప్పుకుంటారు. బృందావనంలో శ్రీకృష్ణుడు ఈ చెట్టు కింద కూర్చుని మురళి వాయించే వారని,కుమార సంభవ కావ్యాలలో కూడా వీటి ప్రస్తావన ఉంది. ప్రాచిన ఆయుర్వేద చరక సంహితలో ప్రస్తావించినట్టుగా చరిత్ర చెపుతుంది. ఈ పుష్పాలను ఔషధంగా వినియోగించేవారట, స్వామివారికి ఎంతో ప్రీతికరమైన ఇట్టి పుష్పాలను చెన్నై నుంచి తెప్పించి ఒక భక్తురాలు శ్రీవారికి సమర్పించుకుంది. పొగడ పువ్వులతో అలంకరించిన స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాలు గోవింద నామస్మరణతో మారు మ్రోగింది.

# మధు యాష్కిగౌడ్‌ని పరామర్శించిన ఆర్ కృష్ణయ్య, బండ్ల గణేష్



**ఎల్‌బినగర్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్‌ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ పరామర్శించారు. బంజారాహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లి, తల్లి మరణం పట్ల చింతనలో ఉన్న మధుయాష్కి గౌడ్‌కు వారు తమ సానుభూతిని తెలియజేశారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు కూడా మధుయాష్కి గౌడ్‌ని పరామర్శించారు.



# నీలం.. నామినేషన్ ఘనం



## బలహీనవర్గాల బిడ్డ మధును గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

### భారీ ర్యాలీతో నిండిపోయిన మెదక్ వీధులు

- గుమ్మడిదల టోల్‌గేట్ నుంచి మెదక్ వరకు జనవాహిని
- జెండా ఊపి ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ
- చిట్కుల్‌లో ప్రత్యేక హోమం.. తల్లిదండ్రుల స్మారక విగ్రహాల వద్ద సంతకం



తల్లిదండ్రుల స్మారక విగ్రహం వద్ద నామినేషన్ పత్రాలపై సంతకం చేస్తూ...





కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ ప్రక్రియ ఘనంగా జరిగింది. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి రాకతో కొత్త ఊపు సంతరించుకోగా.. మెదక్ వీధులన్నీ అశేష జనవాహినితో కిక్కిరిసిపోయాయి. చిట్కుల్‌లో ప్రత్యేక హోమం జరిపించి, తన తల్లిదండ్రులు నీలం నిర్మల్ రాధా స్మారక విగ్రహాల వద్ద మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా నామినేషన్ పత్రాలను మధు అందుకున్నారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్న ఆయన.. తన తల్లిదండ్రుల విగ్రహాల వద్ద ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం గుమ్మడిదల టోల్ నుంచి భారీ ర్యాలీని మంత్రి సురేఖ జెండా ఊపి ప్రారంభించగా.. మెదక్ జిల్లా కేంద్రం వరకు పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ కొనసాగింది. దారుల వెంట నీలం మధుకు అపూర్వ ఆదరణ లభించడం, పేదింటి బిడ్డ మధును గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునివ్వడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం నింపింది.

పటాన్‌చెరు/మెదక్ బ్యూరో,ఏప్రిల్ 20 (జనంసాక్షి)







